# పెళ్లికట్నం

**'మంజీర'**

"ఘోరాపుటోయ్ ఎల్లయ్యా. ఎంత పని జరిగిందో" అన్నాడు దీనంగా రామన్న కాపు.

"ఏటిబాబు, ఏంజరిగింది?" అన్నాడు ఆత్రుతతో ఎల్లయ్య.

"పదిమందిలోనూ యింత అవమానం జరిగింది నీకింకా తెలియలేదూ? యింక తలెత్తుకుతిరగడం ఎలాగ చెప్పు."

"ఏమయింది బాబూ?"

"ఏమయిందీ! మన పెద్దకాపు లేడూ, పదిమందిలోనూ ఛెళ్ళుమని పది లెంపకాయలు కొట్టేశాడట మా అబ్బాయిని."

"ఆ. ఏంటి? ఎంతపని చేశాడు! ఊరికేనా?" అన్నాడు ఎల్లయ్య కొంచెం కోపంతో.

"ఏదో ఒకమిష. మనల్ని కొడితేమాత్రం ఏం చెయ్యగలం, బీదవాళ్ళం."

"అసలు కారణం చెప్పారు కాదు."

"మనవాడా దారంట పోతూన్నప్పుడల్లా, ఆ పెద్దకాపుగారి అమ్మాయి లేదూ..."

"ఆ! అదిగో, ఏదో చేసుంటాడు సామాన్యుడా?" అన్నాడు తేలికగా ఎల్లయ్య.

"అసలు వినకుండా నువ్విలా అంటే ఎలాగ చెప్పు, అన్నాడు రామన్న కాపు కాస్త తగ్గించిన స్వరంతో.

"చెప్పండి, మరి"

"అసలు ఆడదీ మొగాడూ గొడవలో ఉంటేచాలు. ఆ పాడుభూమి కాస్తా ఆ అవతానికే దక్కుతుంది నిజానిజా తెలావున్నా. అదే చిక్కు. వాడు దారిన పోతూంటే మూడు నాలుగుసార్లు నుంచి పిలుస్తోందిట. ఊరుకుంటూ వచ్చాడుట. మొన్న మళ్ళీ పిలిచింది. ఈ దరిద్రపు తలవంచుకువచ్చేస్తే ఎంతబాగుండును! తిన్నగా దాని మొహం మీద మొహం పెట్టి."

"ఆహా" అన్నాడు ఎల్లయ్య కథకన కందాయంలోకి వచ్చిందని.

"నీకేమన్నా బుద్ధుందా లేదా? ఈసారి మళ్ళీయిలా వస్తే మీనాన్నతో చెపానంటూ దబాయించాడుట. వీడు చెబితే ఏమి పుట్టిమునుగుతుందో అని ఉన్నవి లేనివి కల్పించి ఆమె చెప్పేసి వుంటుంది తండ్రితో"

"హాఁ! ఎంతకన్నా ఉన్నాడు." అన్నాడు చేతులు రాసుకుంటూ ఎల్లయ్య.

"వీడలి దానితండ్రికి వెంటనే చెప్పేసినా బాగుండును. కలంకొట్టిన రాయిలా వూరుకున్నాడు. వివరించేస్తే యింకిలాంటి పనులు చెయ్యదనుకున్నాడుట. ఏముంది! ఈరోజు వీదంట వెడుతూంటే పిలిచి పది లెంపకాయలు కొట్టాడుట, బలముందికదా అని. అంతేకాకుండా నానా మాటలు అన్నాడుట."

"అయితే మనవాడు చవటదద్దమ్మలా ఊరుకున్నాడా? జరిగిన సంగతి పదిమంది ముందరా విప్పడిసేసి, పక్కకొటుకు చెప్పుదెబ్బ కొట్టవలసింది" అన్నాడు ఎల్లయ్య కోపంతో వణుకుతూ.

"అంత తెలివితేటలుంటే ముందు జాగ్రత్తపడును కాదా. అయినావీడు చెబితే మాత్రం వినేదెవడు లే. పెద్దకాపు భాగ్యవంతుడు. పైపెచ్చు ఆయనకు ఒక్కగాని ఒక్క కూతురు. ఆపిల్ల ఏమని చెప్పిందో ఏంటో. అది మనఖర్మం అనుకోవాలి. ఇదేదో సామెత చెప్తారు చూడు అరటాకు ముల్లుమీదపడ్డా—ముల్లొచ్చి అరటాకుమీద పడ్డా అరటాకుకే నష్టం అలావుంది." అన్నాడు నిట్టూర్పు వదులుతూన్నట్లు.

"చాలా బాగుంది."

"నోరు మూసుకూరుకోవడమే, ఇంకేం చెయ్యగలం? కానీ అంతమందిలో మన పరువెందుకు తియ్యాలి. లోపలకుపిలిచి నాలుగు కొట్టవచ్చునుగా" కళ్ళంటనీళ్ళొచ్చి వంత పర్యంతం అయింది.

ఇంతట్లో మువ్వై ఏళ్ళ ముసలయ్య చక్కా వచ్చాడు. వచ్చి రావడంతోనే "కొడతాడయ్యా, కొడతాడు. ఇంతాజరిగాక కూడా యింకూరుకోడం ఎందుకంట?"

"యిదిగోనయ్యా ఎల్లయ్యా, వీడుకూడా ఉన్నాడు."

"నువ్వుండి కూడా యింతఘోరం జరుగుతూంటే ఊరుకున్నావా?"

"ఏమిటి చెయ్యడం? అదేమాటికే [illegible]న్నాడు. మనోడునోరు మెదపడు. యింకో తెవరూ మనోడు లేడు. ఏంటి చెయ్యడం అయినాగాని యిది ఊరా? అడవా? చెప్పు దబ్బుంటే మాత్రం? తనకే కంటపోలనా?" అన్నాడు ముసలయ్య అర్థంలేని ఉద్రేకంతో.

"అయితే మరి ఏం చేద్దామంట" అన్నాడు ఎల్లయ్య.

"నోరుమూసుకుని మనోడివాడాయలకు పోవద్దని చెప్పుకోవడమే!" అన్నాడు రామన్న కాపు నిస్పృహతో.

"యిలా నూరుకుంటే యీ యేళయాడు రేపునువ్వు, ఎల్లుండినేను" అన్నాడు ముసలయ్య.

"ఇప్పుడేటిసేద్దాం" అని ఎల్లయ్యా కాస్తసేపు "ఊరుకుని" "అయితే ఆడిబుర్రతీసి పారేద్దామా ఏటి...ఏం అర్థరాత్రన్నా" అన్నాడు.

"అప్పే ఆదేం సాధించేదు. తర్వాత చిక్కుల్లో పడతాం."

"అయితే, ఏటి చెయ్యాలో చెప్పవోయ్."

"రేపుకోర్టులో కేసుపెట్టవోయ్ మామా, తర్వాత తెలుసుద్ది మనోడిపవ."

దబ్బో! ఆడికేదు దుంగ పాత్రం యేడోస్తాదురా."

"మేమంతా లేమటోయ్. సాయముండి చెప్తాం సాక్ష్యాలు. దానికేం బయపడ కోక."

"యీ కోర్టుగొడవలు నేపడలేనోయ్" అన్నాడు రామన్న ఆందోళన బయట పెడుతూ.

"అయితే యిలా చెప్పుదెబ్బలుతిని ఊరుకుంటే మనమర్యాద నిలుస్తుందంటావా? రేపూళ్ళో కాస్తగౌరవంగా తిరగొద్దా? మనవోడివల్ల తప్పుంటే అనుకోవచ్చు. మేమంతా, నువ్వు, కట్టపడుతూంటే ఊరుకుంటావా? పద రేపు బస్తీపోయి ప్లీడరును కలుసుకొందాము."

"అయితే నీ యిష్టంవచ్చినట్లు చేయవోయ్" అన్నాడు రామన్న కాపు ముసలయ్య [illegible]. ముగ్గురూ లేచి ఎవళ్ళ ఇళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు.

## 2

"నా కొడుకు లేచాకెత్తిపోయాడు," అన్నాడు ఎల్లయ్య.

# ★ పెళ్ళి కట్నం ★

"అడివిబాబుల్లో కలుస్తాడు. మునసబుగారు గారడిగే ప్రశ్నలకు మరో మర్యాదున్నవాడయితే ఉరేసుకు చస్తాడు. అయినా డబ్బుగురించి గడ్డితింటున్నాడు," అన్నాడు ముసలయ్య.

"మళ్లీ వాయిదాయేయించాడు. వాయిదామీద వాయిదా. యింతే అడిగితుకు," అన్నాడు రామన్న విసుగా.

"మన ప్లీడరుగారుకూడా అదేఅన్నారు. ఇంకవాయిదాపడకుండా చూస్తానన్నాడు"

"యీ వాయిదాలో గెలుపురప్పదు. యింతకన్న యింకేంకావాలి" అన్నాడు సంతోషంతో.

"నిజమేగాని కేసువెళ్లాలిగా మరి. ఖర్చు గురించి ఆలోచిస్తున్నా," అన్నాడు రామన్న.

"ఏదో ఒకటిచూదాం మామా. యింత మారింతర్వాత యిదుపుంటే ఏలాగూ!"

"అదే ఆలోచిస్తున్నా! కార్యగారా అన్నాయి. అది అప్పుడు. చూదాం."

"కష్టపడకపోతే న్యాయం ఎలాదక్కుంది మామా"

"ఇదిగో, ముసలయ్యా! మన్నికి పాతుల్ని అందరినీ సిద్ధంగా యుండమనిచెప్పి తిరిగిరా. మనిద్దరంవెళ్లి డబ్బుతీసుకువద్దాం," అన్నాడు రామన్న.

ముసలయ్య, రొల్లయ్య కలిసివెళ్లారు.

రామన్న కొడుకు యిలాంటిగొడవల్లో ప్రవేశించడం యిదే మొదటిసారి అవడంచేత చాలా ఆందోళనపడుతూ ఉన్నాడు. అదే సాకుంగా తనే నెట్టుగా సంపాదం గమనిస్తున్నాడు. ఉన్న వాగైరాలు చూస్తుంటూ, ఒకటి రెండుసార్లు దగ్గా అన ... కొలం లాగుతున్నాడు. మర్యాద గౌరవంకోసం, ఎంతైనా తెక్క ... అసలతనికి యీ కేసులగూర్చి, పాపం, తన పెళ్లాంగాజులు, వస్తువులు అమ్మడం యిష్టంలేదు. 'కోటిలో తల దూర్చాక రోకటిపోటుకు వెఱవడంయేంటి' అనే వేదాంతంలో పడవలసివచ్చింది. ఇలా ఆలోచిస్తూ రామన్న కొడుకు వీధిఅరుగుమీద అలా కూర్చొబడి ఉన్నాడు.

ఇంతట్లో ముసలయ్య తిరిగివచ్చాడు.

"చూశావా మామా! మన పాతులలో యిద్దరికి వంట్లో బాగాలేదుట. అందుచేత వాళ్ళు రాలేమంటున్నారు"

"అయితే యిలాగు మరేం చెయ్యాలి," అన్నాడు రామన్న కొడుకు అదుర్దాగా.

"ఏంచేస్తాం యిలాగో ఒకలాగు వాయిదా వేయిద్దాం. తర్వాత చూదుకోవచ్చును."

"అదికాదు ముసలయ్యా! మన ప్లీడరుగారు మరీమరీ చెప్పారుగదా. మనసాతులంతావస్తే కేసు తప్పకుండా మనం గెల్చితీరుతామని. యీ వాయిదాలతో ప్రాణం విసిగిపోతుంటేను" అన్నాడు రామన్న కొడుకు విచారంతో. "యిదిగో యీరూపాయిలు ఉంచు" అంటూ యిచ్చాడు ముసలయ్యకు నాలుగు నోట్లు చేతికందేటట్లుగా వచ్చినడబ్బు. రామన్న మౌనంగా డబ్బు అందుకున్నాడు. ఇద్దరూ కొన్ని క్షణాలు మౌనంగా కూర్చున్నారు. శూన్యంగా ఆకాశంలోకి చూస్తూ.

"ఇదంతా చూస్తే పెదకొడుకు పన్ను గడలా కనిపిస్తోంది మామా! నిజం నీతో చెప్పకేంగాని" అన్నాడు ముసలయ్య అనిశ్చతాన్ని తెలిపేస్తూ.

"అ ఎం త ప ని చే శా డు" అన్నాడు రామన్న కొడుకు కంగారుతో.

"మనరొల్లయ్య అంటాడు. యీయిద్దరు అతికొడుకు డబ్బు తీసి యీనన్నాగం వన్నారంటున్నాడు"

"అదు యింతకీనా తరుతాడు. అక్క మ్మ్కా తినిపించాడూ."

"అదే అనుమానం నాక్కూడా. లేకపోతే పిడుగులాం టోళ్ళకు యేటంత అనారోగ్యం యీరోగాలుకి యేమ దూ నమ్మకులే" అన్నాడు ముసలయ్య కొంచెం విసుగుదుచూ.

"వాయిదాకు పాడయిపోడానికి వచ్చింది దంతా. యేంటి సెయ్యగలుగదా" అంటూ తల పట్టుకున్నాడు రామన్న కొడుకు. అసలు యీసాక్షుల ధరోషామీదే ముసలయ్య రామన్న కొడుకు హెచ్చరించి, పెద్ద కొడుకుమీద కేసు వేయించాడు. వాళ్ళు తనకు మొదటయిచ్చిన వాగ్దానాలు, చేసిన యీ మోసానికి మండి లోలోపల దహించుకు పోతున్నాడు. నిజానికి రామన్న కొడుకూడా ముసలయ్య పరిస్థితి గమనించాడు. అతనికి యెలాగో ఓ లా గ నచ్చ చెప్పాడు, తన ఖర్మన్ని బూతులు తిట్టుకుంటూ తన్ను బుజ్జగించడానికి రామన్న యీ అవస్థంతా పడుతున్నాడని ముసలయ్యకు తెలుసు. నిజానికి రామన్న కొడుకు పాతులందరితో వేడితే యీ వాయిదాలో తప్పక గెల్చి తీరవాలి.

అతని ప్లీడరుగారు చాలా తెలివిగలవారు. అతని వాదనకు న్యాయంలో ప్రముఖు తే మాటుపోటు మాటలకు పెద్ద కొడుకుముఖం వెలవెల బారేది. అతని అనుయాయులకు కళ్ళంటనీళ్ళు తిరిగేవి. రామన్నకు యీసారి హియరింగులో తప్పక కేసు గెల్చేటటు చేస్తానని నొక్కి చెప్పారు కూడా ప్లీడరు.

ఏమయినా మరునాడు బయలుదేరి వెళ్ళాల్సిందే ఉన్న ఒక్కొక్కరే పాతులను కూడగట్టుకుని. అయిం దాని విచారించడం తెలివి తక్కువంటూ రామన్న ముసలయ్యను యింటికి పంపాడు.

### 3

మరునాడు సరయిన కాలంలో రామన్న కొడుకు, పెదకొడుకు యిద్దరూకూడా న్యాయ స్థానంలో హాజరయారు. పెదకొడుకు అతని తాలూకు వాళ్ళు ఓ ప్రక్క కూర్చున్నారు. రామన్న కొడుకు అతనితాలూకు వాళ్ళు తన ప్లీడరుగారితో యేమో మాట్లాడు తున్నారు. సంగతంతా విన్నాక ప్లీడరుగారు చాలా విచారించారు. అయినా మరేం మించిపోలేదని రామన్నకు ధైర్యం చెప్పారు. రామన్నకు కాస్త ధైర్యం చేకూరింది. ప్లీడరుగారు లోనికి వెళ్ళారు.

ముసలయ్య కనిపించడం లేదేమో అని రామన్న నలువైపులా చూచాడు. రెండు మూడుసార్లు పిలిచాడుకూడా. అయినా అతని జాడ దొరకలేదు. ఎల్లయ్యను పిలిచి అతనిని తీసుకురమ్మని పంపాడు, చుట్టు ప్రక్కల కోటలో ఎక్కడయినా ఉన్నాడేమోనని. ఇంతట్లో ప్లీడరుగారు కూడా

(౭౭ వ పేజి చూడుడు)


## కుట్టుపని స్వబోధిని

దుస్తులు శరీరమునకు ఒక విధమైన అందమును కలుగజేయును. అట్టి అందము గుడ్డను కత్తిరించుట, కుట్టుటలో వచ్చును. ఏయే దుస్తులకు కొలతలు ఏ విధముగ తీసుకొనవలయునో—కుట్టుపనియందు తీసుకొనవలసిన జాగ్రత్త—కాడీలు—వివిధ రకముల ప్లవుసలు - వివిధ రకముల మొదలు కత్తిరించువిధము—లేసులు అతికించి కుట్టుట—వివిధ రకముల ఫ్రాకులు—బనియనులు—షర్టులు—స్లీకుషర్టులు, కోట్లు, బుష్‌కోట్లు—లార్చులు, పేంటులు, నిక్కర్లు—బ్రాయర్లు మొదలగు అనేక రకముల దుస్తులు కుట్టు విధానములు ఆధునిక పద్ధతుల ననుసరించి వ్రాయబడెను. కుట్టుపని నేర్చుకొనువారి కని ఇదివరలో నేర్చుకొని నూతన విధానములను తెలుసుకొనదలచినవారికిని ముఖ్యముగ చదువతగినది. వెల: రు. 2/

ఎన్. వి. గోపాల్ అండ్ కో.,

పో. బా. నెం. 74, నెం. 68, కృష్ణప్పనాయకన్ గుంటవీధి, మద్రాసు-1.

## ★ పెళ్ళి కట్నం ★

(14 వ పేజీ తరువాయి)

కబురు పంపాడు రామన్నకు సిద్ధంగా ఉండమని. ముసలయ్య రాలేదు, సరికదా అతని కోసం పంపిన యెల్లయ్యకూడా కనపడ్డం లేదు. రామన్నకు యేదో కీకారణ్యంలో వదలబడినట్టుంది. ఒక్కసారి యిటూ అటూ చూచాడు నిస్పృహతో. ప్రక్కనుండి అంగలు వేసుకుంటూ యెల్లయ్య వస్తున్నాడు, రామన్నకు కొస్త ధైర్యం చిక్కింది. యెల్లయ్య దగ్గరకువచ్చి రావడంతోనే "ప్లీడరుగారు మరేం భయం లేదన్నారు. మనల్ని యింక సిద్ధంగా ఉండమన్నారు. ముసలయ్య యేడీ?"

"అదూ యెళ్ళి అళ్ళలో జేరిపోయాడు," అన్నాడు యెల్లయ్య.

"ఎవడేనా నవ్వుతాడు. బుర్రపోతే కలవదు," అన్నాడు రామన్న సందేహంతో.

"అలాగే అనుకుంటూండు. నాకళ్ళారా చూశాను, అదూ, ఆ పెద్దకాపూ ప్రక్క ప్రక్కనుకూర్చుని కులాసాగా మాట్లాడుతోండడం."

"నాకు నమ్మకంలేదు. ముసలయ్య యింత మోసం చేస్తాడా?"

"రావయ్యా చూద్దూగాని," అంటూ రామన్న చేయిపట్టుకుని లాక్కెళ్ళాడు–ఎల్లయ్య.

రామన్న తనకళ్ళను తానే నమ్మలేకపోతున్నాడు. తనవేపు చూచీ చూడనట్లు నటిస్తున్నాడు ముసలయ్య. రామన్న కాపుకు ఒక్కమారుగా గట్టిగా ఏడుద్దామా అనిపించింది. ముసలయ్య పెద్దకాపు యిచ్చిన కిళ్ళీ నములుతూ, యిటు చూడకుండానే, ఎంతో సంతోషంగా మాటా మంతీ ఆడుతున్నాడు. హృదయం కాలిపోతూంది రామన్నకు. అక్కడ నిలబడకుండా వెనుదిరిగి పోయాడు తన పూర్వస్థానంలోకి, అతని వెనకాలే తల వాల్చుకుని ఎల్లయ్యగూడా పోయాడు.

ప్లీడరు వచ్చాడు. "అందరినీ సిద్ధంగా ఉండమనండి. కొంతసేపట్లో పిలుస్తా"డని చెప్పాడు. జరిగినసంగతి రామన్న ప్లీడరుకు తెలియజేశాడు. ప్లీడరు పెదవి విరిచాడు. మోసం జరిగిందని చెప్పాడు.

"బాబూ యేమయినా మంచికేగాని మరో వాయిదామాత్రం వేయించకండీ," అన్నాడు రామన్న కాపు గద్గదకంఠంతో.

ప్లీడరు మౌనంగా ఊరుకుని లోపలికి వెళ్ళాడు.

రామన్నకు అంతా అగమ్యగోచరంగా ఉంది. ఏం చెయ్యాలో బోధపడ్డంలేదు. కళ్ళంట నీళ్ళు తిరుగుతున్నాయి.

కోర్టుజవాను రామన్న పేరు పిలిచాడు. రామన్న లోనికివెళ్ళాడు. ప్లీడరు, ముసలయ్య ఏవో మాటాడుతున్నారు. అవతల ప్రక్కనుండి పెద్దకాపూ, ఆయన ప్లీడరు వచ్చారు. ఇదంతా ఓ మాయమంత్రంలా కనపడింది రామన్న కాపుకు.

ప్లీడరూ, ముసలయ్య నేరుగా రామన్న దగ్గిరకే వచ్చారు. రామన్నముఖం అటు త్రిప్పాడు అసహ్యంతో.

"మావా, పెదకాపుతో రాజీ కుదిర్చాను. యేమంటావు" అన్నాడు ముసలయ్య. రామన్న మాట్లాడలేదు.

"చూడండి, ఆయనకూడా చాలా విచారపడుతున్నాడు, జరిగినదానికి. అదిగాక ఆయన అనవసరంగా తన వంశమర్యాదలు పాడు చేసుకోడానికి యిష్టపడడంలేదు. చూడండి, యీ గొడవలగురించి అన్యాయంగా ఆ అమ్మాయి కోర్టు కెక్కడం, నానాగొడవలు పడడం ఏమంత సబబుగా వుంటుంది. ఆయన మీ కయిన ఖర్చులన్నీ అణాపైసలతో యిచ్చుకుంటానని ఆయన ప్లీడరుద్వారా నాకు కబురుచేశాడు. ఏమంటారు?" అన్నాడు, ప్లీడరుగారు నిజంగా తనా కేసు నెగ్గినంత సంతోషం కనబరుస్తూ.

"దానిని గురించే నేనూ యింతసేపూ మాట్లాడాను. ఆయనగూడా చాలా విచారించాడు జరిగినదానికి. తప్పు తన కూతురిదేనని ఒప్పుకున్నాడు కూడా. కావాలంటే నీకు క్షమాపణ చెప్పుకుంటా నన్నాడు. తెలీక చేసినదానిని మరచిపో మంటున్నాడు. ఏమంటావు?" అన్నాడు ముసలయ్య. రామన్నకాపు ఏమీ చెప్పలేకపోయాడు. కొంచెం తేరుకుని ప్రక్కనున్న యెల్లయ్యతో "ఏమంటావు?" అన్నాడు.

"బాగానే ఉంది. అయిన ఖర్చులన్నీ అణాపైసలతో పుచ్చుకుని స్నేహంగా ఉండడమే మంచిది. ఈ గొడవవల్ల ఉపయోగం యేముంది కాని," అన్నాడు.

"అలాగే కానియ్యవోయి," అల్లుడా అన్నాడు. రామన్న ముసలయ్యతో

రాజీ కుదిరిపోయింది. రామన్న కాపుని క్షమాపణ వేడుకున్నాడు పెద్దకాపు. తప్పంతా తన కూతురిదేనని తెలుసుకున్నా నన్నాడు. రామన్న కాపుగూడా చాలా సరళంగా ప్రవర్తించేడు. ఇన్నాళ్ళు యిద్దరి మధ్యనున్న విరోధం మంచు పొగలా విడిపోయింది. ఇద్దరూ ఒకళ్ళనొకళ్ళను యిదివరకన్న యెక్కువ స్నేహంతో చూసుకున్నారు. పెదకాపు నవ్వుతూ రామన్నతో అన్నాడు.

"చూడవోయి రామన్నా! నిజానిజాలు తెలీకుండా నీకొడుకు నలా చేసినందుకుగాను అతనికాళ్ళు పట్టుకోదలచుకున్నాను. ఏమంటావు."

"ఎంతమాట మహ్రరాజా. వాడికాళ్ళు పట్టుకోడం ఏంటిలెండి."

"కుర్రవాడవనీ, పెద్దవాడవనీ వాడి నవమానపరచి బాధించినందుకు పట్టుకోక తప్పదు. ఇందువల్ల గౌరవం తగ్గదు. సరికదా వృద్ధిచేసుకున్నట్లవుతుంది" అన్నాడు పెద్దకాపు నవ్వుతూ.

"అలాంటి పనిమాత్రం యెన్నడూ జరగడానికి వీల్లేదు, ఏదో కర్మవశాత్తూ ఇలా జరిగిందికాని; అంతమాత్రానికే ఇంత పనా!" అతని హృదయ వైశాల్యాన్ని, నిష్కాపట్యాన్ని తెలియజేశాడు రామన్న.

"అది కాదయ్యా, మీ అబ్బాయికి కన్యాదానం పోద్దామనుంది. ఏమంటావ్?" అన్నాడు పెద్దకాపు చల్లకొచ్చి ముంత దాచడ మెందుకని.

"అదికిష్టము గావాలిగా," అన్నాడు నసుగుతూ రామన్న.

"అవన్నీ అయాయి. ముహూర్తంగూడా నిర్ణయించాము. మీఅంగీకారం మేతరువాయి."

"అందరికీ యిష్టంఅయితే నా కెందుకు గాదు?" అన్నాడు రామన్న సంతోషంఅపుకున్నా ఆగకుండా పెదవుల సందులలోనుండి, కళ్ళ మూలల్లో నుండి పరుగెడుతుండగా—

రామన్న కొడుకు గట్టివాడన్నారు ఊరంతా. 'కొట్టినందుకు పెద్దకాపుచే కాళ్ళు పట్టించేడు. అబద్ధం చెప్పినందుకు పెద్దకాపు కూతురు మెడకు తాడుకట్టి మరీ లాక్కెళ్ళాడు ఇంటికి' అని వేళాకోళాలాడారు. ★

## సహ్యాద్రి లేఖ

(7-వ పేజీ తరువాయి)

కాంతులు అందజేస్తాను. ఈ కుటుంబ భవిష్యత్తులో మీ గాఢ విశ్వాసాన్ని తెలియజేస్తాను. తన తప్పువలనకాక, ఏదో కారణంవల్ల మనకంటే వెనకబడివున్న సభ్యులకు సహాయం చేయాలని కెనడా ఉత్సాహపడుతున్నదని విన్నవిస్తాను. పేదలమైనా ధనికులమైనా, మంచిలో చెడులో, సుదినాల్లోనూ దుర్దినాల్లోనూ ఎప్పుడూ ఒకే కుటుంబంగా, అవసరమైతే ఇతరు లందర్నీ ఎదుర్కొని అయినాసరే, కాని దేవునిదయవల్ల అందరితో స్నేహంగా ప్రవర్తిస్తామని వెల్లడి చేస్తాను..."

ప్రస్తుత భారత పర్యటనకు 1958 ఆగస్టు 26 న తన కార్యక్రమాన్ని ప్రకటిస్తూ డీఫెన్ బేకర్ ఇలా అన్నారు:—

"కామన్వెల్తులోని కొన్ని దేశాలు మనకు దూరంగా ఉన్నాయి. అవి చైతన్యవంతమైన దేశాలు; పురోభివృద్ధిని, సర్వ స్వాతంత్ర్యాన్ని కాంక్షించే దేశాలు. వాటితో కెనడాకుగల సంబంధాలను నేను ఎంతో గౌరవిస్తాను. ఆ దేశాల నాయకులతోను, ప్రజలతోను సన్నిహిత సంబంధా లేర్పరచుకొనేందుకు, అలా ఏర్పరుచుకోవటం ద్వారా ప్రపంచశాంతికి కూడా దోహదం చేసేందుకు ఆయా దేశాలలో వీలైనన్నిటిలో పర్యటన చేయాలని నా సంకల్పం." ★